పాక్ – అమెరికన్ సైనిక సంధి ప్రపంచ శాంతికి ప్రమాదకరమని నిరసిస్తూ యీనెల 8 వ తేదీన ఇచ్చట జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ సందర్భంలో తీర్మానం చేయబడింది.

అఖిలభారత మహిళా సంఘం రక్షణకు అనువుగా వుండేకేతిని యిచ్చిన పిలుపు ననుసరించి విజయనగరం మహిళాసంఘం వారి ఆధ్వర్యాన స్థానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్బులో ఆరోత్తర్జాతీయ మహిళా దినం 8 వ తేదీ సాయంత్రం హైభవోపేతంగా జరుపబడింది.

బహిరంగ సభకు శ్రీమతి సి. వరలక్ష్మిగారు అధ్యక్షత వహించారు.

స్థానిక మహిళా సంఘ నాయకురాలు, రాష్ట్రి మహిళాసంఘ ఉపాధ్యక్షులు అయిన డాక్టరు జె. వి. లక్ష్మీగారు అంతర్జాతీయ మహిళా సంస్థ ప్రారంభాన్ని ఇంతవరకూ చేసిన ఉద్యమాల ఫలితాలను ఆంధ్రరాష్ట్రి మహిళా సంఘం తీసుకోవలసిన తక్షణ కార్యక్రమాన్ని విపులీకరించారు

రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్థాపించబడిన అంతర్జాతీయ ప్రజాస్వామిక మహిళా సంఘం సుమారు 66 దేశాలలోని 14 కోట్లకు పైగా స్త్రీలకు ప్రాతినిధ్యం వహిస్తూందని డాక్టర్ లక్ష్మి వివరించారు.

రాబోవు యుద్ధాలకు నాంది అవుతూ సైనిక సమీకరణలకు, ఆయుధ నేరణకు ప్రత్యేకంగా వ్యతిరేకిస్తూ వివిధ దేశాలు శాంతికి దోహదమొచ్చే చర్యలకవలంబించాలని ప్రపంచ మహిళా సంస్థ కోరుతోందని శ్రీమతి లక్ష్మి వివరించారు.

తరువాత శ్రీమతి భవానీ పాకిస్తాన్ అమెరికా సైనిక సంధిపై ప్రసంగిస్తూ పాకిస్తాన్ – భారత దేశాల స్త్రీ శిశువుల ప్రాణాలకు ఎంతో ముప్పు వాటిల్లుతుందో విశదీకరించి ఈ సంధిని, శాంతిని వాంఛించే భారత స్త్రీలంతా తీవ్రంగా వ్యతిరేకించాలని సభావతి కోరుతున్నారనే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానం మీగ్రోవంగా ఆమోదింపబడింది.

"స్త్రీలు – నియోగం" అనే సమస్యపై శ్రీమతి సరోజిని ప్రసంగించారు. నియోగంలో లింగభేదం ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలనే తీర్మానం ప్రతిపాదించారు.

సభ్యత తెలుగు స్త్రీలలో లలితకళలు సంవర్ధన్లంలో లోపించిందని, వారిలో అభిరుచిని స్త్రీలంతా ఇతోధిపరచుని ప్రోత్సహించాలని శ్రీమతి జె. విజయలక్ష్మి కోర్కొన్నారు.

స్త్రీల ఆర్థిక స్వావలంబనం ఇవ్వాలనీ, ఆస్తి హక్కులు కల్పించాలనీ శ్రీమతి సుశీలాదేవి వ్యక్తపరిచింది.

## సత్తెనపల్లి తాలూకా మహిళా సంఘ సమావేశం

సత్తెనపల్లి, మార్చి 10

నేడు సత్తెనపల్లి తాలూకానుపిళ్ళా కార్యకర్తల సమావేశం శ్రీమతి లక్ష్మీ పరమేశ్వరిగారాధ్యక్షతను జరిగింది. సమావేశానికి తాలూకాలోని పలు గ్రామాలనుండి కార్యకర్తలు అయిదువందలు తాలూకా మొత్తంపైన 700 మందిని సంఘసభ్యులుగా చేర్చించుటకు, రాష్ట్రి మహిళాసభకు 7 గురు ప్రతినిధులను పంపడానికి, నిర్ణయింపబడింది. శ్రీమతి యక్కలపాటి అనసూయమ్మ గారాధ్యక్షురాలిగా గుంటూరు మున్సిపల్ హైస్కూలు భవనంలో మార్చి 20 వ తేదీన ఒక మహిళా సమావేశం జరుపుటకు నిశ్చయించారు.

## స్థానిక సంస్థల ఉద్యోగుల సమ్మె

జరుగుటానికి ఆంధ్రియా కేమో వారి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 13

భారత జాతీయ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రస్తుతాని వరుసగా సంభవిస్తున్న ప్రమాదాలను ఆపడానికి ఆంధ్రియా కేమో వారి నిర్ణయం చేయడం జరిగింది.

ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ, ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, రక్షణ మంత్రి శ్రీ కైలాస్‌నాథ్ కట్జూ, రైల్వే మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, వాణిజ్య మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్, ఆరోగ్య మంత్రి శ్రీ అమృత్ కౌర్, రవాణా మంత్రి శ్రీ జగ్జీవన్ రామ్, సమాచార మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ మొదలైన వారు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఇటీవల రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలకు కారణాలు ఏమిటో తెలుసుకోవడానికి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించడం జరిగిందని, ఈ సంఘం తన నివేదికను సమర్పించిన తర్వాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఈ సమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ, ఇటీవల రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలకు కారణాలు ఏమిటో తెలుసుకోవడానికి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించడం జరిగిందని, ఈ సంఘం తన నివేదికను సమర్పించిన తర్వాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

## దాదాభాయి నౌరోజి చిత్రపటం ఆవిష్కరణ

పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో

న్యూఢిల్లీ, మార్చి 13

భారత జాతీయ పితామహుడు దాదాభాయినౌరోజి చిత్రపటాన్ని నేడు స్పీకర్ మవలంకర్ పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో ఆవిష్కరించారు.

ఈచిత్రపటాన్ని పార్శీ కులంవారితరపున బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. కె. వాడియా పార్లమెంటుకు బహూకరించారు.

ఈ ఆవిష్కరణ మహోత్సవానికిఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు హాజరయ్యారు.

భారతదేశానికి స్వరాజ్యసందేశాన్ని ఇచ్చిన మహానీయునిచిత్రం పార్లమెంటు సభ్యులకు ఎల్లప్పుడూ ఉత్తేజం కలిగించగలదని శ్రీ మవలంకర్ ప్రసంగిస్తూ అన్నారు.

## కాలేజీల్లో బోధనా భాషగా హిందీ

ప్రవేశ పెట్టడానికి

బొంబాయి ప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, మార్చి 13

గత మూడు సంవత్సరాలుగా కాలేజీలలో హిందిని బోధనాభాషగా ప్రవేశపెట్టడానికి విశ్వవిద్యాలయాలు చొరవతీసుకోలేకపోయినాయని బొంబాయి విద్యా మంత్రి శ్రీ దినకర్‌రావు దేశాయి నేడు బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రసంగిస్తూ విమర్శించారు. అందువలన ప్రభుత్వమే ఆ చొరవను తీసుకోవడానికి నిశ్చయించుకొన్నదని ఆయన తెలియజేశారు.

ప్రభుత్వం తన ఉద్దేశ్యాలను విశ్వవిద్యాలయాలకు లఘ్వై రుద్దబలచలేదని, 1951 లో యీ విషయంలో తన అభిప్రాయాన్ని తెలుపుకూడా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు తాము లేఖలు పంపామని మంత్రి దేశాయి తెలిపారు. అయినా ఇంతవరకూ ప్రభుత్వ అభిప్రాయాల ననుసరించే విశ్వవిద్యాలయాలు నవమకపోగా, కనీస ఈ విషయాన్ని గురించి పరిశీలించనైనాలేదని ఆయన పేర్కొన్నారు.

## విజయనగరంలో భూకంపం

విజయనగరం, మార్చి 12

ఈరోజు సుధ్యాహ్నం గం.1-45ని విజయనగరంలో పెద్ద శబ్దంతో ఈము పొట్లు భూమి కంపించింది. కొన్నిచోట్ల ఇండ్లగోడలు బీటలు వారాయి. ఇప్పటి వరకు ఎలు గలు లాడాయి. వాల్టేరులోనూ ఈ రోజుల్లో 6వ సారి కంపించింది. ఇంత పెద్దగాగోడ కంపించలేదు. ప్రజలంతా బీతావహులయ్యారు. విజయనగరానికి పని నిమిత్తం వచ్చిన "విశాల

హైదరాబాద్ తెళ్ళు

# శాసనసభలో తెలుగుభాష

## ప్రాంతీయభాషల ఉత్తరువు ఖానీ

హైదరాబాద్ అసెంబ్లీలో భూపాల్ సమస్య ఏకాభిప్రాయంపై ఇప్పుడు ప్రాముఖ్యతకి వచ్చింది. 52 లో కాకుండా సభ సమావేశాలలో నూటికి 75 వంతులు ఉర్దూలోనే వ్యవహారం జరిపినవారి. తర్వాత స్థానం ఇంగ్లీషు కి. ఆంధ్ర ప్రాంతీయ భాషలకి ఇక్కడ స్థానం లేదు. చాలమంది మహారాష్ట్రులున్నారు. వారు మరాఠీ, ప్రాంతీయులమ్మంటూ వీళ్ళు చాలామంది మధ్యలో తెలుగువారున్నా వారు మాతృభాషలో మాట్లాడలేరు. చివరకు కట్టుబడే ప్రసంగం మహారాష్ట్రులు ఉర్దూలోనే ప్రసంగించారు.

కాంగ్రెసుపార్టీ పాలుపోసి పెంచిన వారున్నారు పోకసు వారిది. ఆని ఈసారి కాంగ్రెసు నుండి తప్పుకొని కాంగ్రెసువారికి మీదే ఊయోగిస్తున్నాయి.

వారం రోజుల క్రితం కన్నడ ప్రాంతాలలోని గుల్బర్గ జిల్లా పంబోలి చర్చలంలో ఒక పోకసు వకిల శ్రీ పిట్టిగామప్ప అనే కాంగ్రెసువారిని నిబుద్ధుడా కాల్చి చంపేసింది. ఆయన నీకేంద్ర మాటిక్ అను కాంగ్రెసువారిని ప్రభుత్వ బాధపడ్డారు.

ఒక వేపున ప్రాంతీయ భాషలలో ఉపన్యాసాలు పిపిగించుకుంటూపోయే కొండోపేపున వ్యవహారాల నిర్వహించే మార్గాల వస్తేనెంప వలపిన అవసరం శాసన సభకు ఎక్కువ యింది. తెలుగులో మాట్లాడుతూంటే, అంగ రికీ తెలిసేటట్లు ఉర్దూలో మాట్లాడవలసిందని స్పీకరు స్థానంనుంచి తెలుగులోనే అర్థాన్ని చెప్పుతున్నాయి. ఆటు వంటి సందర్భాలలో ఉపన్యాసకులు చటుక్కున భాషమార్చేవారు, ఏడాది క్రితం. ఉర్దూలోకన్న తెలుగులో తమ అభిప్రాయాల్ని ఎక్కువ విస్పష్టంగా చెప్పగలుగుతా మాడానికి కొంపర సిద్ధపడడం నేను ఎరుగుదును. ఇప్పుడని లేదు. తెలుగులో బాగా చెప్పలుగు తాము గనక అందులోనే మాట్లాడ వచ్చామని ఖచ్చితంగా చెపుతున్నాయి. ఇది పరిపాటి అయిన కొద్దీ, కొత్త కొత్త ఉపన్యాసకులు ముందుకు వస్తున్నారు.

♦ ♦ ♦

కోర్టులలో ప్రాంతీయ భాషల్ని వాడకంలోకి తేవాలనే అభిప్రాయం చిరకాలంగా ఖానీచేయుచుమూంది. కోర్టులలో ప్రజానీకం పొందుతూన్న కష్టాల్ని ఎవ్వరూ ఎగరగలమా? వస్తాలలో ద్రావిడ దొకటి, ఇవిడే దొకటి. సరిగ్గానే ఇదివిని భూమిక అర్థం చేసుకొనే దొకటి. కేసులలో చెప్పే దొకటి, వకీలు దొకటి, కేసు వేగొకటి, ఈ విధంగా ప్రజలు అనంతమైన మోసానికి గురి అవుతున్నారు. ఈసితిలో కోర్టులలో ప్రాంతీయ భాషా ప్రవేశ పెడుతూవడం చాల మంచి సంగతి. కాని అనేకశక్తులు పని చేసి, ఆప్రవేశపెట్టడం వాయిదా పడింది. దానిపై శాసనసభలో అన్ని పక్షాలూ అన్న ప్రాంతాల వారూ ఆందోళన చూపుతారకుకొన్నా. చిత్రంగా దాన్ని గురించి తలచేవారే కనుపడు. మూ నంగా అది పెండిక్కి వెళ్ళవేయుచుండి. సకుంద్రాలలో గ్రామాలస్థితి సమ్యం అయ్యేవరకూ ఈకిధానం అవలంబిస్తే చిక్కులు వస్తాయనే వాదం కొందరు తెస్తున్నారు. జడ్జీలు, కోర్టుఉద్యోగులు ప్రాంతీయ భాషలు తెలిసేవారు దొరకరనేవాదం కొందరిది. సకల పక్షాల్లు, కోర్టుపక్షులూ నిరుద్యోగులయి దిగ్భ్రమలోనివ్వబడుతారనేవాదం కొందరిది. ఇవన్నీ వాదాలలో లేని అభిప్రాయం కొన్ని ఆధ్యాయాలు చేస్తున్నారు. అలశాలాస్థుల, ఉపాధ్యాయులు లేకపోవడం ఆంధ్రుల వాదనలు నిజమని చూపుతారకుకొన్నా. చిత్రంగా దాన్ని గురించి తలచేవారే కనుపడు. మూ నంగా అది పెండిక్కి వెళ్ళవేయుచుండి. సకుంద్రాలలో గ్రామాలస్థితి సమ్యం అయ్యేవరకూ ఈకిధానం అవలంబిస్తే చిక్కులు వస్తాయనే వ

# పురపాలక సంఘాలకు ఇతోధిక అధికారాలిచ్చే కొత్త చట్టం

## ప్రభుత్వం త్వరలోనే తయారు చేయాలని ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షుల తీర్మానం

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 15

పురపాలక సంఘాలకు ఇతోధిక అధికారాలనిస్తూ కొత్త చట్టాన్ని తీయాలని చేయాలని నిన్న నిక్కచ్చిన సమావేశమైన ఆంధ్ర పురపాలక సంఘాధ్యక్షులు సభ్యులు తీర్మానించారు.

పురపాలక సంఘాల చట్టాన్ని ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్ చట్టాలను రద్దుచేసి, పుర పాలన వ్యవహారాలలో ద్వంద్వ పాలన పరిస్థితిని తొలగిస్తూ కొత్త చట్టాన్ని చేయాలని వారు తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. పురపాలక సంఘాలకు, ఆ సంఘాల అధ్యక్షులకూ ఇతోధిక అధికారాలను ఇవ్వాలని కూడా కోరారు.

మోటారు వాహనాల పన్నుల వసూలు టోల్ గేటు చట్టాలను కూడా రద్దుచేసి, పుర పాలక సంఘాలకు ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చేయాలనిప్రభుత్వం తీర్మానంలో కోరారు.

ప్రాంతీయ రవాణా సంఘాలలో పురపాలక సంఘాధ్యక్షులను సభ్యులుగా నియమించాలని, తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుణ్ణి దేవస్థానం సంఘంలో సభ్యుడుగా నియమించాలని కూడా తీర్మానించారు.

కాకినాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ని. వి. కె. రాఘవాచారి చేసిన సూచనను అనుసరించి ఆంధ్ర పురపాలక మండలికి నియమావళిని తయారుచేసే నిమిత్తం ఓ గురుతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. దీనికి నెల్లూరు చైర్మన్ శ్రీ సుబ్బారెడ్డి గారు సమావేశకర్తగా వ్యవహరిస్తారు.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ దామెర్ల వెంకటరావు, శ్రీ పి. వి. కె. రావు, శ్రీ తెన్నేటి పుల్లయ్యగార్లు సభ్యులుగా వుంటారు.

ఈ మే నెలాఖరులో జరిగే సర్వ సభ్య సమావేశం నాటికి సంఘ నిబంధనావళిని మీరు పూర్తి చేయవలసి వుంటుంది.

## "ఆయుధ పోటీని మానుకొని ఆర్థిక పోటీకి రండి"

### పశ్చిమ దేశాలకు సోవియట్ పిలుపు

లండన్, మార్చి 14

తూర్పు, పశ్చిమ దేశాలు ఆయుధోత్పత్తిలో పోటీపడడానికి బదులు, రెండింటి ఆర్థిక వ్యవస్థల (సామ్యవాద, పెట్టుబడిదారీ వ్యవస్థల) మధ్య ప్రజాపరిపాలనలో, ప్రజల జీవనస్థాయిని పెంపొందించడంలోనూ, పోటీపడాలనీ, పోటీయటు కవ్వించే ఇలాంటి పోటీనే అభిలషిస్తున్నామనీ మాస్కో రేడియో వ్యాఖ్యాత బోరిస్ లియాంటీవ్ నేడు ప్రకటించాడు.

కొన్ని చోట్ల హత్యచేస్తూ ఓటు చేశారని, రహస్య ఓటింగ్ లేదని, బాలట్ పెట్టెలకు అడ్డంగా దోమతెరలు వేట్టడంవల్ల అంతా కప్పుకుతూందని సుస్థిరవర్తి అన్నాడు. విశ్వసంఘటనకు వ్యతిరేకించే వారి పేర్లను కూడా కొన్ని ఓట్లు ప్రాసుకున్నారట కూడా.

తూర్పు బెంగాల్‌లోని ఎన్నికల ప్రచారంచేసే కరాచీవె తుంటున్న భుట్టో జిన్నాకూడ ఎన్నికోద్యోగులు లీగ్‌కు అన్యాయం చేశారని సక్రమంగా ఎన్నికలు జరగలేదని అన్నది.

అధికారపక్షమయిన ముస్లిమ్‌లీగ్ ఇలా ఫిర్యాదుచేయడం వింతగా వుందని అభిజ్ఞ వర్గాలంటున్నారు. ఇదివరకటి ఎన్నికలలో ముఖ్యంగా పరిశీలిస్తే ఎన్నికలలో ప్రతిపక్షాలవారు ఎన్నికలు న్యాయంగా జరగలేదని ఆక్షేపించారు.

## సోవియట్‌లో ఎన్నికలు ప్రారంభం

మాస్కో, మార్చి 14

సోవియట్‌లో నేడు సుప్రీం సోవియట్‌కు డెప్యూటీలుగా ఎన్నికలు ప్రారంభమయ్యాయి. సోవియటు ప్రజలు ఈ ఎన్నికలను పెద్ద పండుగగా జరుపుకొంటున్నారు. సోవియటులో 18 ఏళ్ళు నైబడ్డ ప్రతి స్త్రీకి, పురుషునికి ఓటింగు హక్కు ఉన్నది. మొత్తం 12 కోట్ల ఓటర్లలో నూటికి 99 వంతులవరకైనా ఇప్పటి పోలింగులో పాల్గొంటున్నారని పరిశీలకులు చెబుతున్నారు.

## ప్రకాశంగారితో అమెరికా ఉపరాయబారి సమావేశం

కర్నూలు, మార్చి 14

మద్రాసులో అమెరికా ఉపరాయబారిగా నియమితుడైన హెన్రీకాల్వెర్ రామ్సే నేడక్కడ వచ్చాడు. ఆయన డిక్కడ ముఖ్యమంత్రి ప్రకాశంగారిని తదితర మంత్రులను కలుసుకొన్నాడు. ఏదో మర్యాదకు కలుసుకోవడం తప్ప ఈ సమావేశాలకు మరో అర్థం ఏమీలేదని అక్కడంటున్నాడు.

## గవర్నరు త్రివేదీయింట తన కుమారుని వివాహ సందర్భంలో

కర్నూలు, మార్చి 14

తమ కుమారుని వివాహసంరంభంలో ఆంధ్రగవర్నరు శ్రీ చందులాల్ త్రివేదీ నేడక్కడ ఒక విందుచేశారు. ఈవిందు మంత్రులూ రాజకీయనభ్యులు ఇతర అధికారులూ హాజరయ్యారు. త్రివేదీ కుమారుడు శ్రీ బాలముకుంద్ త్రివేదికి మొన్న నే గుజరాత్‌లో వివాహమైంది. సౌరాష్ట్ర ప్రభుత్వ దివాన్యా కార్యదర్శి శ్రీ చంపాలాల్ త్రివేదీ కుమార్తె జ్యోత్స్నతో ఈ వివాహమైంది.

## సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యుడుగా శ్రీ బింగా లక్ష్మీకాంతంగారి ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 14

ఇక్కడ చెండు రోజులుగా సమావేశమవుతున్న భారత సాహిత్య అకాడమీ కార్యవర్గ కార్యాల సమావేశం నేడు ఆకస్మికంగా ఎన్నికలు జరగడంతో ముగిసింది.

అధ్యక్షులుగా ప్రధాని నెహ్రూ ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాధాకృష్ణన్ ఎన్నిక అయ్యారు.

తొమ్మిదిమందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అందులో శ్రీ బింగా లక్ష్మీకాంతంగారొకరు. మిగతావారు మౌలానా ఆజాద్, డాక్టర్ మజుందార్, శ్రీ ఆనందశంకర్, శ్రీ బి. వెంకటప్పయ్య, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, శ్రీ ఈమానుయేల్ మోజే, డాక్టర్ కె. కె. క్రిష్ణమీనన్, ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు, శ్రీ బలరాజ్ సాహ్ని, శ్రీమతి అమృతా ప్రీతమ్.

జనరల్ కౌన్సిలుకు ప్రతినిధులుగా శ్రీ పరీక్షిత్, శ్రీమతి లక్ష్మీదేవమ్మ లనుకూడా ఎన్నుకొన్నారు. వి. రా. పాఠ్యపుస్తకాల సమితి సభ్యులుగా నిర్వహించడానికి సర్దార్ పటేల్ శ్రీ ఎ. ఎస్. కే, హుమాయూన్ కబీర్‌లను నియమించారు.

## ఎన్నికోద్యోగులపై లీగ్ అధ్యక్షుడి ప్రయోజనపై సానుభూతి చూపారట

ఢాకా, మార్చి 14

తూర్పు బెంగాల్ ఎన్నికలు న్యాయంగా జరగలేదని, ప్రభుత్వ పక్షమూ, ప్రతిపక్షాల పక్షమూ చెండా ఆరోపిస్తున్నాయి.

తూర్పుబెంగాల్ ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడూ, ముఖ్య మంత్రీ అయిన నూరుల్ అమీన్ తన నియోజకవర్గం నుండి నేడు ఇటుకై వచ్చాను. ఎన్నికోద్యోగులు ఎన్నికలను అతిక్రమించారని అమీన్ అన్నాడు. "ఏ పార్టీకి మీరు వోట్లేయ్యలేదు"? అని కొందరిని ఉద్యోగులు ప్రశ్నించారనీ, లీగ్‌కు వోటు ఇస్తానని చెబితే ఏవో కుంటిసాకులు చెప్పి వారిని వోటుచేయకుండా ఆపినేసే వారని అన్నాడు. విశ్వసంఘటనకు వోటిచ్చేవారికోమాత్రం అన్ని సౌకర్యాలు కల్పించారని నూరల్ అమీన్ అన్నాడు.

నూరుల్ అమీన్ పోటీచేసిన నియోజకవర్గంలో ఎన్నికలు సక్రమంగా జరుగలేదనీ, పోలీసుల, ఉన్నతోద్యోగుల హుంగామావల్ల ప్రజలు స్వేచ్ఛగా వోటు చేయలేదని విశ్వసంఘటన నాయకుడు సుహ్రావర్దీ తెలియజేశాడు. ఎన్నికలముందు ఆ నియోజకవర్గంలో 31మంది అరెస్టువారంట్లు జారీచేశారనీ, అయిదుగురిని అరెస్టు చేశారనీ సుహ్రావర్దీ అన్నాడు. అరెస్టయిన వారితో పోలింగు ఏజంట్లుకూడా ఉన్నారు.

కొన్ని చోట్ల హత్యచేస్తూ వోటు చేశారని, రహస్య ఓటింగ్ లేదని, బాలట్ పెట్టెలకు అడ్డంగా దోమతెరలు వేట్టడంవల్ల అంతా కప్పుకుతూందని సుహ్రావర్దీ అన్నాడు. విశ్వసంఘటనకు వోటిచ్చేవారి పేర్లను కూడా కొన్ని వోట్ల ప్రాసుకున్నారట కూడా.

తూర్పు బెంగాల్‌లోని ఎన్నికల ప్రచారంచేసే కరాచీవె తుంటున్న భుట్టో జిన్నాకూడ ఎన్నికోద్యోగులు లీగ్‌కు అన్యాయం చేశారని సక్రమంగా ఎన్నికలు జరగలేదని అన్నది.

అధికారపక్షమయిన ముస్లిమ్‌లీగ్ ఇలా ఫిర్యాదుచేయడం వింతగా వుందని అభిజ్ఞ వర్గాలంటున్నారు. ఇదివరకటి ఎన్నికలలో ముఖ్యంగా పరిశీలిస్తే ఎన్నికలలో ప్రతిపక్షాలవారు ఎన్నికలు న్యాయంగా జరగలేదని ఆక్షేపించారు.

## మంత్రివర్గ నిర్మాణానికి ఫజ్లుల్‌హక్ షరతులు

### తమ కార్యక్రమానికి కేంద్రం సహకరించాలని

ఢాకా, మార్చి 14

తన కార్యక్రమాన్ని అమలుపరచడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇస్తూ సూచించితానని హామీ ఇస్తే తప్ప తాను మంత్రివర్గాన్ని ఏర్పరచబోవడంలేదని బిక్యసంఘటన నాయకుడు ఎ. కె. ఫజ్లుల్ హక్ నేడొక ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

విశ్వసంఘటనకు అఖండ విజయం లభ్యమయిన ఫజ్లుల్ హక్ అన్నాడు.

ఫజ్లుల్ హక్ కార్యక్రమంలో ఈ క్రింది విషయాలున్నాయి: (1) తూర్పు బెంగాల్‌కు ఎక్కువ స్వయంపరిపాలనాధికారాలు. (2) భారత-పాకిస్తాన్‌ల మధ్య ప్రయాణానికి అనుమతి పత్రాల పద్ధతిని రద్దుచేసుటు, భారతదేశంతో వర్తకాభివృద్ధి. (3) బెంగాలీ భాషను రాజభాషలలోనొక దానిగానూ గ్రహించుట.

పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, ద్రవ్య చలామణీలను మాత్రం అట్టిపెట్టుకుని రక్షణ వ్యవహారాలను రాష్ట్రాలకు వదలాలని విశ్వసంఘటన కోరుతోంది.

బెంగాలీని రాజభాషలలో ఒకటానిగా గుర్తించాని. అయితే ఇంగ్లీషుకూడా కొన్నాళ్ళు అట్టిపెట్టవచ్చు వర్తక వాణిజ్యాలకు, అంతర్జాతీయ వ్యవహారాలకు ఇది అవసరం—అనివ్యాఖ్యానించినట్లు తెలియజేస్తోంది.

తూర్పు బెంగాల్‌లోని విశ్వసంఘటన ప్రభుత్వానికి కేంద్రానికి సహకరించి పనిచేయాలని ఫజ్లుల్ హక్ అన్నాడు. పోట్లాటలు కోరడం లేదన్నాడు. లేకపోతే సంప్రదింపులతో చర్చించమనీ, పాకిస్తాన్ ప్రభుత్వంలో కూడా కూడా పూర్తిగా చర్చించి కేంద్రంలో ప్రాతినిధ్యాన్ని ఏర్పరచమనీ కోరితే, చేయమన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వంలో కూడా కూడా పూర్తిగా చర్చించి కేంద్రంలో ప్రాతినిధ్యాన్ని ఏర్పరచమనీ కోరితే, చేయమన్నారు.

ఈరోజు అగ్రస్థానంలో ఉన్నవారు రేపు మిలిటరీ సహాయం కోరవచ్చునని కూడా స్వీకరించాడు.

## "సింహళ భారతీయులకు అన్యాయాన్ని సహించం"

### III

### సింహళ భారతతాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

కొలంబో, మార్చి 14

ఇటీవల జరిగిన భారత - సింహళ ఒడంబడికకు "అవ్యాసమైన, అసమంజసమైన" అభ్యంతరాలెత్తి ఇరుదేశాల సుస్థిరుల స్నేహసంబంధాలను చెడగొట్టవలదని సింహళ భారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం నేడొక తీర్మానం చేసింది.

"సింహళ" ప్రజలంటే ఎవరోనిర్వచిస్తూఇటీవల ప్రభుత్వంచేసిన ప్రకటనకు కాంగ్రెస్ కార్యవర్గం అసమ్మతినితెలియజేసింది.

"సింహళ ప్రజలు" అనగా అసలు పుట్టినవాయ లేక రిజిస్టరయినవారేగాని, ఇంకా దనుకూస్తులు పెట్టి నిచారణలో వున్నవాయ కారని ప్రభుత్వం అనడం సమంజసం కాదని కాంగ్రెస్ కార్యవర్గం ఆక్షేపించింది.

భారత జాతీయులుగా రిజిస్టరు చేయించుకొనే కొద్దిమందికన్న లెక్కకు భారతసంతతి అంతమూ శాశ్వత సింహళ జనాభాగా అంగీకరించి అందుకు తగు చట్టాలు చేయాలని కార్యవర్గం కోరింది.

కార్యవర్గం యింకా ఇలా తీర్మానించింది.

"భారతీయుల పౌరసత్వ హక్కులను, రాజకీయహక్కులనుగుర్తించేలాగా వీరిని ఇతర సింహళ ప్రజలలాగానే చూడాలి. సింహళం తప్ప మరో మాతృభూమిలేని భారతీయులపట్ల వివక్షత చూపితే సహించబడదు. ఇది ప్రధాని కోర్కె. ఈ విషయంలో రాజీ లేదు. ఈ ప్రధాన హక్కును నిరాకరించే ఏ చట్టాన్నీ, వ్యవహారాన్నీ సింహళ భారత కాంగ్రెసు ఆమోదించజాలదు.

"భారత పౌరసత్వం పొందమని ప్రోత్సహించడానికి మాకు అభ్యంతరం లేదు. అందుకు నిర్బంధ పద్ధతులు పనికిరావు. భారతీయులను చాలాకాలం వరకు "ఏదేశం"లేని వాహనాగా ఇప్పటికి ఒడంబడిక ప్రకారం పరిగణింపబడేమాట నిజమే. కాని భారత పౌరసత్వం పొందమని 'ప్రోత్సాహం' పేరిట నిర్బంధించడంతగదు.

"ఇలా 'ఏదేశానికి' చెందని వ్యక్తులకు పనిచూపించకపోవడం, వారి ప్రయాణాలపై నిషేధాలుంచడం కాంగ్రెస్ సహించదు."

## సింహళ భారతీయులపై బండారనాయకె దాడి

కొలంబో, మార్చి 14

సింహళంలో ఉన్న భారతీయుల దుకాణాలను, వారితో వ్యవహారాన్ని, పూర్తిగా బహిష్కరించాలనీ, దేశాన్ని ఆర్థికంగా కాపాడాలంటే అదొక్కటే మార్గమనీ సింహళ ప్లాన్లసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు బండారనాయకె ఇక్కడొక బహిరంగసభలో అన్నాడు. ఇటీకల జరిగిన సింహళ - భారత ఒడంబడికను ఖండించడంకోసం జరిగిన సభ అది.

ఉద్యోగ సింహళీయులలో తోటల్లో తగిన చెర్యలు తీసుకోడానికి తొలిమెట్టు లక్షమంది తో ఒక 'సేన'ను తయారు చేయబోతున్నానన్నాడు. ఆతోటల్లో ఎక్కువగా భారతీయులు పని చేస్తున్నారు. ఆ భారతీయులను అక్కడ నుంచి తొలగించి ఆపనులు ఆక్రమించమని సేనకు కోరట ఈ చర్య.

"భారతీయులున్నంతలో ఈలక్ష సేన లోని వారిని నియమించడానికి అంగీకార ప్రభుత్వం ఏమిచేయాలంటే చేయండం" అని అన్నాడు.

చూపించుకోవడానికి ఒక్క భారతీయుని కూడా ఉండవలసిన అగత్యం లేదనీ, అన్ని పనులనూ కాపలసిన బలం ఉన్నదనీ అన్నాడు. "తెనెతయినంత సింహళీయులు దొక్కుపోతే కొన్ని తోలుబొమ్మలనైనా చేయవలసిందేగాని, భారతీయులను ఇంకా నుంచి, దేశానికి ప్రయోజనం తెచ్చిపెట్టుకోలేము" అన్నాడు.

## సింహళ పార్లమెంటు సభ్యులు ఇండియాలో పర్యటనకై ఆగమనం

మద్రాసు, మార్చి 15

14 మందితో కూడిన సింహళీపార్లమెంటుకి రాయబారివర్గం నేడు విమానంలో ఇక్కడకు వచ్చింది. వీరుభారత ప్రభుత్వ ఆహ్వానంలోనూ రెండు వారాల పాటు ఇండియాలో పర్యటిస్తారు.

ఈప్రతినిధివర్గానికి సింహళ ప్లానుమెంటు స్పీకర్ ఆల్బర్టు ఎఫ్. పెరీరా నాయకత్వం వహించారు. ప్రజాసభ స్పీకర్ శ్రీ మవ్‌లాంకర్ ప్రతినిధిగా శ్రీ కొన్నెరు రామయ్య వీరికి ఘనస్వాగతమిచ్చారు.

వీరిలో 7 నుంది మంది మొదటిసారి ఇండియా చూడడానికి వచ్చారు. వీరిలో ఇద్దరు మహిళా సభ్యులున్నారు. వీరు ఢిల్లీ, ఆగ్రా, జైపూర్, బొంబాయి, మైసూరు, ఊటీ, మదురై, తంజావూరు, మద్రాసు మొదలైన ప్రదేశాలు చూస్తారు.

## ఇరాక్ రాజు సన్మాన సభలు కాంగ్రెస్ సభ్యుల బహిష్కరణ

కరాచీ, మార్చి 14

ఇరాక్ రాజు గౌరవార్థం ఇవిటి జరుగుతున్న వివిధ సన్మానాలలో పాల్గొనవడానికి పాకిస్తాన్ రాజ్యాంగ నిర్ణయసభలోని కాంగ్రెస్ సభ్యులు నిరాకరించారు.

దీనికి కారణాలను రాజ్యాంగ నిర్ణయ సభలోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు యస్. కె. చటోపాధ్యాయ వివరించాడు. తమ జాతీయ దుస్తులతో సన్మాన సభలకు వెళ్ళలేదలచగా ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని ఆయన అన్నాడు. జిన్నా, లియాకత్ అలీఖాన్‌ల కాలంలో ఇలాంటి ఘటన జరగలేదని అనడన్నాడు. తాను ఎన్నో అంతర్జాతీయసభలలో పాల్గొన్నానని, చివరకు బకింగ్‌హామ్ భవనంలోకూడా తమ జాతీయ దుస్తులకు ఎవరూ అభ్యంతర పెట్టలేదని చటోపాధ్యాయ అన్నాడు.

ఇద్దరు ముస్లింలీగ్ సభ్యులు కూడా ప్రభుత్వ ప్రవర్తనకు ఆక్షేపణ తెలియజేశారు.

అహ్మద్ జాఫర్ అనే, రాజ్యాంగ నిర్ణయ సభ్యుడు, రాజ్యాంగ నిర్ణయ సభ్యులకు తగుగౌరవం ఈయనందుకు ఆక్షేపణగా తాను కరాచీలో ఇరాక్ రాజు స్వాగతంలో పాల్గొనలేదని అన్నాడు. బీసంషావాజ్ కూడా తన ఆక్షేపణ తెలియజేస్తూ, సభ్యులను ప్రభుత్వ ఉపకార్యవర్గుల కన్నా హీనంగా చూస్తున్నదని తెలియజేశాడు.

## రెడ్ షర్ట్ ఉద్యమ నాయకులెవరూ డెటెన్యూలుగా లేరట

లాహోర్, మార్చి 14

1948 సెప్టెంబరు 15 వ తేదీ నుండి నిషేధంలోవున్న "రెడ్ షర్ట్" సంస్థకు చెందిన సభ్యులెవరూ ఇపుడు డిటెన్షన్‌లో లేరని సరిహద్దు ముఖ్య మంత్రి అబ్దుర్ రషీద్ తెలియజేశాడు.

ఈ సంస్థపై నిషేధం తీసివేస్తారా అని ప్రశ్నించగా శాంతి భద్రతలదృష్ట్యా ఈ నిషేధం అవసరం అని ముఖ్య మంత్రి అన్నాడు.

మరో ప్రశ్నకు జవాబు చెబుతూ 63 గురు డిటెన్యూలు విడుదల చేయబడ్డారని చెప్పాడు. ఇపుడు యిద్దరు మాత్రమే డిటెన్యూలుగా వున్నారనీ, అందులో ఒకరు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవు క్రింద, మరొకరు కేంద్ర ప్రభుత్వం ఉత్తరవుక్రింద అరెస్టయినని చెప్పాడు.

ఇంతకు పూర్వం రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాలను ఆమోదించింది. అమెరికా సైనిక సహాయం, టర్కీ - పాక్ సంధి, ఈ రెండిటికీ అసెంబ్లీ తన్నాన్ని తెలియ జేసింది.

ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు దీనికి అసమ్మతిగా బయటకు వెళ్ళిపోయారు. సభ్యులకు తెలియజేయకుండా ఎజెండాలో లేని ఈ విషయాలను చర్చకు తెచ్చారని వారన్నారు. తీర్మానాలను ఆమోదించిన పిదప ఈ విషయమై మాట్లాడడానికి స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌కు బాటఅసమ్మతి తెలియజేశారు. ఈ తీర్మానాలను స్పీకరే అధ్యక్ష పీఠం నుండి ప్రవేశపెట్టాడు.

న్యూఢిల్లీ, మార్చి 14

కాశ్మీర్ శీతాకాల రాజధాని జమ్మూను వీడిపోవ ప్రారంభంలో రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దర్శిస్తారు.

జమ్మూలో రాష్ట్రపతి నాలుగు రోజులుంటారు. అ పిమ్మ డే కాశ్మీర్ రాజ్యాంగసభలోకూడా ప్రసంగిస్తారు.

## మాలోటావతో భారత రాయబారి సంభాషణలు

మాస్కో, మార్చి 14

మాస్కోలోని భారత రాయబారి కె. పి. యస్. మీనన్ సోవియట్ విదేశాంగమంత్రి మాలోటావ్‌ని నిన్న కలుసుకొని అరగంటకు పైగా సంభాషణలు జరిపాడు. "వివిధ అంశాలపై స్థూలంగా సంభాషణలు జరిగాయి"ని మాత్రమే భారత రాయబార కార్యాలయం వారుతెలిపారు. కాని, ఆ అంశాలేమిటో చెప్పలేనిలుకుంటున్నారు.

ఈ సంభాషణలు మీనన్ కోరిక మేరకే జరిగాయన్నారు.

## రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌తో చర్చలు

మద్రాసు, మార్చి 15

మద్రాసులోని భారత ప్రధాన కమిషనర్ శ్రీ కె. వి. కామేశ్వరమూర్తి, సెక్రటరీ శ్రీ ఎ. నరసింహారావు నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులతో రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ ముందు ఆంధ్ర ప్రభుత్వ తరపున చేయవలసిన సాక్ష్యాన్ని గురించి, ప్రత్యేకంగా కోరవలసినవిషయాలు గురించి సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

కోరవలసిన రాష్ట్రాల నిర్మాణ విషయంలో ఊహించిన వివిధాంశాలు మీనన్ ఈ ఇద్దరూ ఇటీవలనే ప్రధానమంత్రి నెహ్రూకి రాజీనామా ఇచ్చిన మిత్రులు పాత్రికులకు ఖరారుచేశారు.

# చిన్న రేవుల అభివృద్ధి

## ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తుందని శాసనసభలో శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, మార్చి 15

కోస్తా పొడుగునా చిన్న రేవుల అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహించగలదని ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

స్వతంత్ర సభ్యులు శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు కడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చిన్న రేవుల అభివృద్ధి విషయంలో ఒకనిర్ణయానికి వచ్చేముందు వాటిని సమగ్రంగా సర్వే చేయవలసి వుంటుందన్నారు.

శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారు కడిగిన ఒక ఉపప్రశ్నకు జవాబిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలాఅన్నారు:

"ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో చిన్న రేవుల అభివృద్ధికోసమని శేం ప్రభుత్వం 9 లక్షల 89 వేల రూపాయలు అప్పుచ్చింది. ఈడబ్బును ఆంధ్ర మద్రాసులమధ్య పంచవలసిన విధానాన్ని గురించి అప్పు చెల్లించే మరతులను గురించి ఏంచేయాలో ఇంకా ఆలోచిస్తున్నాం."

మరో ఉపప్రశ్నకు జవాబిస్తూ చిన్న రేవుల అభివృద్ధికి ఇంకొంచెం అప్పుకావాలని ఆంధ్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు సంజీవ రెడ్డిగారన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధికి 2 లక్షల 75 వేలు, బందరు రేవు అభివృద్ధికి ఒక లక్షా 70 వేలు వ్యయం అయే ప్రణాళికలు తయారుచయ్యాయనీ, వీటిని గురించి ప్రభుత్వం ఇంకాఆలోచిస్తోందని ఆయన వెల్లడించారు.

రంగూనుకు వెళ్ళే ఓడలు విశాఖపట్నానికి వచ్చే ఏర్పాటు చేయాలని కాని పక్షంలో ఇప్పుడు రంగూనువెళ్ళే ఆంధ్రులంతా అటు కలకత్తాలో ఇటు మద్రాసులో పోవలసి వస్తోందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారవగా ఈ విషయమై ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రతిస్తుంతని సంజీవ రెడ్డిగారన్నారు.

విశాఖపట్నం హార్బరులో రద్దీని తగ్గించడంకోసం భీమునిపట్నం రేవును అభివృద్ధి చేయాలని శ్రీ ముళ్ళపూడి వీరభద్రుడుగారు (కమ్యూనిస్టు) చేసిన సూచనతో సంజీవరెడ్డిగారు ఏకీభవించారు.

## ఆస్తిఅప్పుల పంపిణీ నివేదిక

### తయారయిన తక్షణమే శాసన సభ్యుల కందిస్తామని ప్రకాశంగారి హామీ

కర్నూలు, మార్చి 15

మద్రాసు ఆంధ్రరాష్ట్రాల మధ్య ఆస్తి అప్పుల పంపిణీకి సంబంధించిన నివేదిక తయారవగానే శాసనసభ్యులకు అందించగలమని ముఖ్యమంత్రి ప్రకాశంగారు నేడు ఆంధ్ర శాసనసభలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గానడిగిన ప్రశ్నపై జవాబు చెప్తూగా అన్నారు.

చెన్నాప్రగడ విభజనకు ఏర్పడ్డ సలహా సంఘంగానీ ఇంతవరకు విజేసే ఏదీ తయారు చేయలేదని ఆయన చెప్పడంతో ప్రశ్నోత్తరాలు ముగిసిపోయాయి.

## ఖైదీలకిచ్చే ఆహారం శాసనసభలో ప్రశ్నలు

కర్నూలు, మార్చి 15

నేడు ఆంధ్ర శాసన సభలో శ్రీ కొరపాటి పట్టాభి రామయ్యగారు (కమ్యూనిస్టు) అడిగిన ఒకప్రశ్నకు ఆంధ్ర మంత్రి విశ్వనాథంగారు జవాబిస్తూ నిజంగా పప్పులూ, పాలూ అలవాటున్న ఖైదీలకు పప్పులూ, పాలూ ఆహారం ఇస్తామన్నారు.

ఇప్పుడు ఖైదీలకు అలవాటైన ఆహారాన్ని ఇవ్వడం లేదని, కాగా నియమావళిలో వున్న ఆహారాన్ని మాత్రమే వారి కిస్తున్నామనీ అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆహారంలో ప్రొటీన్లపదార్థాలను పెంచడం కోసం ఆకుకూరల ఆహారాన్ని ఎక్కువ చేయాలని జైలు సంస్కరణల సంఘం వారు చేసిన సిఫార్సులు అమలు జరుగుతున్నాయన్నారు.

ఇంకో ఉప ప్రశ్నకు జవాబిస్తూ డాక్టర్ల సలహాలైన ఆహారం మార్పులు తుందని శ్రీ విశ్వనాథంగారన్నారు.

సహజాహారానికి అలవాటైనఖైదీల తిండిమినియంలో ప్రకృతివైద్యుల అభిప్రాయాలు తీసుకుంటామని ఆయన హామీఇచ్చారు. ఇంకో ప్రశ్నకు జవాబిస్తూ సాధారణంగా రాజకీయ ఖైదీలు జైలులో వున్నపుడు బలుస్తున్నారని అయన అన్నారు.

## కేంద్ర డీలిమిటేషన్ కమిషన్‌కు సూచనలు ఆంధ్ర మంత్రివర్గంలో చర్చ

కర్నూలు, మార్చి 15

కేంద్ర డెలిమిటేషన్ కమిషన్ సభ్యులు ఈ నెల 17 వ తేదీన ఇక్కడకు వస్తున్నారు. అంచుకని వీరికి అందించవలసిన సూచనలను గురించి నిన్న రాత్రి మంత్రివర్గంవారు సమావేశమై చర్చలు జరిపారు. అయితే వారి చర్చల సారాంశం ఎలావుందోమాత్రం తెలియ రావటంలేదు.

## బ్రిటన్‌లో ఆటంబాంబుల్ నిర్మాణం

### ఆత్మ హత్యాకరమని లేబరు ప్రముఖుని విమర్శ

లండన్, మార్చి 13

బ్రిటన్‌లో ఇష్టంలేదు 'ట్టర్ వల్కన్', 'వేలియంట్' రకపు ఆటం బాంబులు విమానాలను తయారు చేస్తున్నాము. వీటిని తయారు చేయడం తెలివితక్కువతనమే కాకుండా, ప్రమాదకరమని లేబర్ పార్టీ ప్రముఖుడొకడు అన్నాడు.

ఆ పార్టీలోని 'అభివాద' వర్గ సభ్యుడు బెవాన్ ప్రకటన విమర్శించాడు. వీటి ఉన్నట్లు ఒక్క అమెరికాకూ మాత్రమే ఉదజనబాంబులున్నాయి.

ఆ పార్టీలోని ఇంకొక ముఖ్యనేత సంపన్నవర్గ అవసరం, విలాసాలు, ప్రజల ఆరోగ్యం పట్ల ఆందోళన వంటి మాటలు చెప్పడానికి ఇష్టపడడం లేదు. ఇవి ప్రజల పట్ల అంతరాయం కలిగించే సంకేతాలు అని అంటూ ఈ విషయాలపై మాట్లాడడానికి నిరాకరించాడు.

విజ్ఞీ, మార్చి 13

ఉత్తర ఆస్ట్రేలియా 'మోంటీబెల్లో' ద్వీపంలో 2 కోట్ల 40 లక్షల పౌండ్లు వెచ్చించి ఆటంబాంబులు పరీక్షలు జరపడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఈ ద్వీపంలో ఇప్పటికే 30 పౌండ్ల ఉదజని బాంబును పేల్చారు.

ఈ ప్రాంతంలో ఆటంబాంబులు పేల్చడం వల్ల ఎలాంటి ప్రమాదం వాటిల్లదని ప్రభుత్వం చెబుతున్నా,